## ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!

కాంగ్రెస్ పార్టీపై రైతుల ధ్వజం

# నమ్మి'చేతి'స్తే.. నట్టేటా ముంచుతారు

- మూడు గంటల కరెంట్ సరిపోతుందట
- 24 గంటలు వృథా అంటున్న హస్తం నేతలు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు
- అధికారమిస్తే అంధకారమేనని వాపోతున్న రైతులు
- కేసీఆర్ వెంటే నడుస్తామంటున్న కర్షకులు



## మోసపోయేందుకు సిద్ధంగా లేం..



రేవంత్‌రెడ్డి మూడు గంటల కరెంటుతోనే పొలం పారుతదని అంటున్నాడు. అదెలా సాధ్యం. నాకు నాలుగు ఎకరాల పొలం ఉన్నది. ఈ పొలానికి మూడు గంటల కరెంటు ఎలా సరిపోతుంది. గతంలో ఒక పంటకు సరిగ్గా కరెంటు లేక నానా ఇబ్బందులు పడ్డాం. కాంగ్రెసోళ్ల మాటలు నమ్మి మళ్లీ మోసపోం. రైతులకు కాంగ్రెసోళ్లు చేసిందేమీ లేదు. రైతుల బతుకులు ఆగం చేసేందుకు కొత్త నాటకం ఆడుతున్నారు. సీఎం కేసీఆర్ రైతుల కష్టాలను తీర్చేందుకు 24 గంటల కరెంటు ఇస్తున్నారు. రైతులకు అండగా ఉంటున్న కేసీఆర్‌నే మళ్లీ గెలిపించుకుంటాం.

- రాజు, బుర్గుల్, మహ్మదనగర్

## రైతుల క్షేమం కోరేది బీఆర్ఎస్ మాత్రమే..



బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల క్షేమం కోరేది. కాంగ్రెసోళ్లకు రైతుల బాధలు తెల్వదు. ఎకరం ఎన్ని గంటల్లో పారుతుందో కూడా తెల్వదు. అందుకే 3గంటల్లో పారుతుందని మూర్ఖత్వంగా మాట్లాడుతున్నారు. ఎకరం పారాలంటే 12గంటలు పడుతుంది. అందుకే సీఎం కేసీఆర్ రైతుల కష్టాలను తీర్చేందుకు 24గంటలు ఉచితంగా కరెంటు ఇస్తున్నడు. మన దగ్గర 5హెచ్‌పీ మోటర్లు అయితే మస్తు. నీళ్ల గుంజి పొలంలో పారబెట్టాలని 10హెచ్‌పీ మోటరు పెడితే బోర్ల నీళ్లన్నీ ఒక్కసారి ఖతం అయితాయి. బోరు వట్టిపోతుంది. రైతులను ముంచాలని చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్తాం.

- రవి, తున్కిపల్లి, మహ్మదనగర్

## తినే అన్నంలో మన్ను పోసుకోం..



పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు ఎంతో మేలు చేసింది. 24 గంటల కరెంటు ఉచితంగా ఇవ్వడంతో గుంట భూమి కూడా బీడుగా లేదు. తక్కువ నీళ్లు ఉన్నా నిరంతరం కరెంటుతో ఆనందంగా పంటలు సాగుచేసుకున్నాం. మా బాగోగులు చూసుకునే కేసీఆర్ లాంటి మంచి వ్యక్తికి ఓటు వేసి గెలిపించుకుంటాం. కాంగ్రెస్ మాటలు విని మోసపోం. తినే అన్నంలో మన్ను పోసుకోం..

- షేక్ సద్దాం పటేల్, యన్‌భుర

## కాంగ్రెస్ కరెంటుతో ఎవుసం సాగదు..



కాంగ్రెసోళ్లు ఇస్తామంటున్న మూడు గంటల కరెంటుతో ఎవుసం ముందుకు సాగదు. మూడు గంటల కరెంటుతో ఎట్ల సాధ్యమైతది? గతంలో కాంగ్రెసోళ్ల పాలనలోనే కరెంటు కోసం చాలా ఇబ్బందులు పడ్డాం. వస్తు, పోతు ఉండే కరెంటుతో మోటర్లు కాలిపోయి రిపేర్ల ఖర్చులకే సరిపోయేవాళ్లం. ఇంక పంట పైసలు ఏమీ మిగలపోతుండె. సీఎం కేసీఆర్‌కు రైతుల బాధలు తెలుసు కాబట్టే 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్నడు. దీంతో పంటలు పండిస్తూ సంతోషంగా బతుకుతున్నాం. మమ్మల్ని అన్నివిధాలా ఆదుకుంటున్న సీఎం కేసీఆర్‌కే మా మద్దతు.

- సాయిలు, బుర్గుపల్లి, పెద్దకొడప్‌గల్

## జనరేటర్లు, మెకానిక్‌ల చుట్టూ తిరగాల్సిందే..



కాంగ్రెసోళ్ల పాలనలో మాకు 7గంటల కరెంటు విడుతల వారీగా ఇచ్చేవారు. దీంతో జనరేటర్లు నడిపించేవాళ్లం. దీంతో లోవోల్టేజీతో మోటర్లు కాలిపోయి అరిగోస పడ్డ రోజులు ఉన్నాయి. తెలంగాణ వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ నేతృత్వంలో 24 గంటల నాణ్యమైన కరెంటు వస్తున్నది. ఎప్పుడు పొలానికి వెళ్లినా బటన్ వేయగానే నీళ్లు వస్తున్నాయి. కాంగ్రెసోళ్ల మాటలు వింటే మళ్లీ జనరేటర్లు, మెకానిక్ చుట్టూ తిరగాల్సిన పరిస్థితే వస్తుంది. సీఎం కేసీఆర్ సక్రమంగా కరెంటు ఇవ్వడంతోనే రెండు పంటలను సాగు చేస్తున్నాం.

- అశోక్, బుర్గుల్, మహ్మదనగర్

## కాంగ్రెస్ పాలనలో అన్నీ కష్టాలే..



కాంగ్రెస్ పాలనలో కరెంటు ఎప్పుడు వస్తుండెనో.. ఎప్పుడు పోతుండెనో తెల్వకుండె. రాత్రి పొలం దగ్గర కరెంటు కోసం పడిగాపులు కాయాల్సిందే. రాత్రంతా మేల్కొని ఉండి నీళ్లు పారిస్తే అర ఎకరం పొలం తడుస్తుండె. సీఎం కేసీఆర్ సార్ వచ్చిన తర్వాత 24గంటల కరెంటుతో ఇప్పుడు పుష్కలంగా పంటలు పండుతున్నాయి. కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ కష్టాలు తప్పవు. అందుకే 24గంటల కరెంటు ఇస్తున్న కేసీఆరే మళ్లీ ముఖ్యమంత్రి కావాలి. కేసీఆర్‌కే మా మద్దతు.

- శివాజీ, బుర్గుపల్లి, పెద్దకొడప్‌గల్

## ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతాయి..



రైతులందరూ 10హెచ్‌పీ మోటర్లు పెడితే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతాయి. కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్ల రిపేర్ల ఖర్చులు రైతుల మీదనే వేస్తారు. గీ కాంగ్రెసోళ్లను నమ్మితే నట్టేట మునుగుడే. కాంగ్రెసోళ్లు చెప్పినట్లు మూడు గంటల కరెంటు ఇస్తే రైతులకు మళ్లీ కష్టాలు తప్పవు. సీఎం కేసీఆర్ ఏం చేసినా ఆలోచించి చేస్తారు. సీఎం కేసీఆర్ ఇస్తున్న 24గంటల ఉచిత కరెంటుతో రైతులు ఎప్పుడు వీలైతే అప్పుడు పంటలకు నీళ్లు పారిస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల కాలిపోవుడు సమస్యలు లేవు. గర్వంగా చెబుతున్నా నా ఓటు కేసీఆర్‌కే.

- రమేశ్ నాయక్, తలాబ్‌తండా, పెద్దకొడప్‌గల్

## కేసీఆర్ పాలనే కావాలి..



వ్యవసాయం మీద, కరెంటు పైన కాంగ్రెసోళ్లకు అవగాహన లేదు. మూడు గంటల కరెంటుతో గుంట కూడా తడువదు.10 హెచ్‌పీ మోటర్లతో ట్రాన్స్‌ఫార్మర్లపై భారం పడుతుంది. ట్రాన్స్‌ఫార్మర్లు లోడు పడి కాలిపోతున్నాయి. కాంగ్రెస్ వస్తే రైతులకు కరెంటు కష్టాలు తప్పవు. తెలంగాణ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ వ్యవసాయానికి 24గంటల కరెంటు ఇవ్వడంతో రైతులు అన్నిరకాల పంటలు పండిస్తున్నారు. రైతులందరూ సంతోషంగా ఉన్నారు. అందుకే మళ్లీ కేసీఆరే రావాలి...కేసీఆర్ పాలనే కావాలి.

- అంజిగౌండ, వడ్లం, పెద్దకొడప్‌గల్

## పురుగుబూసీ బాధ తప్పింది..



కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు రాత్రి పూట కరెంటు ఇస్తుండె. పొలానికి పోవాలంటే విషసర్పాలతో ప్రాణభయం ఉండేది. సీఎం కేసీఆర్ ఇస్తున్న 24గంటలు కరెంటుతో మోటరు ఆన్‌చేసి చేసి ఇంటికి వస్తే పొలమంతా నీళ్లు పారుతున్నాయి. పురుగుబూసీ బాధ తప్పింది. ధైర్యంగా వ్యవసాయం చేసుకుంటున్నాం. ఉచితంగా ఇస్తున్న కరెంటుతో పంటలు సమృద్ధిగా పండి సుఖశాంతులతో ఉంటున్నాం. రైతుల కష్టాలను తీర్చిన కేసీఆర్‌కే ఓటేసి మళ్లీ ముఖ్యమంత్రి చేస్తాం.

- రాగేశ్, బేగంపూర్, పెద్దకొడప్‌గల్